ఆన్‌లైన్ ప్రవేశాలు రద్దు చేయాలి

గుంతకల్లు: యూజీ, పీజీ ఆన్‌లైన్ ప్రవేశాలను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.జాన్సన్‌బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానం ప్రవేశ పెట్టడం ద్వారా డిగ్రీలో అడ్మిషన్లు తగ్గిపోయాయన్నారు. ఇక పీజీ ప్రవేశ పరీక్ష కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పెట్టడంతో విద్యార్థులు కూడా ఉన్నత చదువులకు దూరమవుతున్నారని విమర్శించారు. నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వేణు, వెంకట్ నాయక్, నాయకులు వినోద్‌కుమార్, శివమణి, రాజ్‌కుమార్, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు


గుంతకల్లు 3వ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్


సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పైలా నర్సింహయ్య, సాంబశివారెడ్డి

గుంతకల్లుటౌన్: సంక్షేమ రథసారథి ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ గంగమ్మ, వార్డు ఇన్‌చార్జ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సచివాలయం బయట వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన ఘనత జగనన్నదేనన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. వార్డు ఇన్‌చార్జ్ రాజశేఖర్, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: నాగసముద్రంలో శుక్రవారం సర్పంచ్ నాగలక్ష్మి, ఎంపీటీసీ తులసమ్మ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ వెంకటరమణప్ప, మండల కన్వీనర్ మోహన్ రావు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి
- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి హాజరయ్యారు. ముందుగా కల్లూరు-2 గ్రామ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ సెంటర్లు నిర్మించి గ్రామంలోనే అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. కల్లూరు- 2 గ్రామ సచివాలయంలో డీబీటీ ద్వారా రూ. 52.70 కోట్లు, పరోక్షంగా రూ. 17.62 కోట్లు, అభివృద్ధి పనులు రూ.4 కోట్లు చేపట్టామన్నారు. గ్రామంలో ఇప్పటికే 300 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, పాలి ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ విజయ భాస్కర్, ఎంఈఓ వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని గాంధీ నగర్ సచివాలయం వద్ద సర్పంచ్ పార్వతి అధ్యక్షతన శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరధిలోని ప్రజలకు రూ.42 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ తెలిపారు. మండల కన్వీనర్ అంకే నరేష్, ఎంపీడీఓ తేజోత్స్న, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు ఆలూరు రమణారెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, పూల నారాయణస్వామి పాల్గొన్నారు.

పామిడి: దేవరపల్లిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ సంక్షేమ బోర్డును ఆవిష్కరించడంతోపాటు పార్టీ జెండా ఎగురవేశారు. రూరల్ సచివాలయాల కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు సక్కా సౌభాగ్య, కాయల మహేష్, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రూరల్ బూత్ కన్వీనర్ ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ వై సూర్యనారాయణ పాల్గొన్నారు.

శింగనమల: లోలూరు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ భాగ్యమ్మ అధ్యక్షతన నిర్వహించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. లోలూరు సచివాలయంలోనే ప్రజలకు దాదాపు రూ.10 కోట్ల లబ్ధి కలిగిందని తెలిపారు. ఏపీ నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ నగేష్, ఎంపీటీసీ మోరార్జీ, నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బలపనూరు అశోక్, మండల కన్వీనర్ నగేష్, జేసీఎస్ కన్వీనర్ వెంకటరమణ పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: భోగసముద్రం సచివాలయం-2లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ రమణమ్మ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు ప్రారంభించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ ఓబులరెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పల్లె నాగేశ్వరెడి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు సచివాలయం-2 వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం-2 పరిధిలో ప్రజలు ప్రత్యక్ష, పరోక్ష పథకాల ద్వారా రూ.19.32 కోట్లు లబ్ధి పొందారని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, తాడిపత్రి మార్కెట్ యార్డు చైర్మన్ కొట్టాలపల్లి హరినాథరెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, వైస్ ఎంపీపీ కడదరగుట్టపల్లి హరినాథరెడ్డి తెలిపారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించి తర్వాత ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. సర్పంచ్ శివకృష్ణ, ఉప సర్పంచ్ హుసేన్ పాల్గొన్నారు.

గుత్తి: స్థానిక 2వ వార్డు సచివాలయం(గుత్తి ఆర్ఎస్)లో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ప్రారంభించారు. వార్డులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్‌యాదవ్ జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్ రెడ్డి, సీవీ రంగారెడ్డి, మధు, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు వెంకట సుబ్బయ్య, గద్దల రూతమ్మ, అర వింద్ బాబు, ఫరూక్, కేవీ రమణ, వరదరాజులు, నరేష్, వాల్మీకి శివ పాల్గొన్నారు.

యల్లనూరు: బుక్కాపురం సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సర్పంచు లక్ష్మీదేవి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. గ్రామంలో సర్పంచు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్, కిశోర్ ఇంటింటా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో లబ్ధి పొందిన కరపత్రాలను పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనరు ప్రతాప్, ఈఓఆర్డీ విజయ్‌శేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి అభిదుల్లా పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: స్థానిక సచివాలయం-2లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరికి జగనన్న ప్రభుత్వానికి టీడీపీ పాలనకు గల వ్యత్యాసాలను గ్రామస్తులకు వివరించారు. ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య)మండల కన్వీనర్ ముచ్చుకోట అమర్‌నాథ రెడ్డి, సచివాలయ కన్వీనర్ పెద్దిరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు పప్పక కళావతి, ఎంపీటీసీ మేకల సరోజ, సర్పంచు ఓబులమ్మ, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి పాల్గొన్నారు.

యాడికి: స్థానిక నం:2 గ్రామ సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈఓ ఎర్రిస్వామి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటనాయుడు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: బసినేపల్లి గ్రామంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ విశాలాక్షి సర్పంచ్ మహబూబ్‌బీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, బసినేపల్లి తండా సర్పంచ్ సుశీలమ్మ, ఎంపీటీసీ శంకరమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ హనుమంతు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ ఫలాలు


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: గడపగడపకూ నవరత్నాల్లాంటి సంక్షేమ ఫలాలు అందించి పేదప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం జగన్‌దేనని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం 20వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ గడిచిన నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని తెలియజేశారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని, ఇళ్లస్థలాలివ్వాలని, రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించడంతో పాటు నిర్ణీత వ్యవధిలోనే మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. 20వ వార్డు ఇన్‌ఛార్జ్ సీఎం.బాషా, ఖాదర్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, పార్టీ యువనేత సిబి.మంజునాథరెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, మాజీ చైర్మన్ రామాంజినేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్ చాంద్‌బాష, కోఆప్షన్ సభ్యులు రాజశేఖర్, ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి,కోదండరామాలయ కమిటీ చైర్మన్ ఎస్.బసిరెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలేపల్లి మధు, వార్డు ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

గార్లదిన్నె: నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు కొండ కింద కొట్టాల, ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అవినీతికి తావు లేకుండా తమ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని దీవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరత్న, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, నాయకులు బృందావనం రామాంజనేయులు, మాబు, రవి, చితంబరరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, చీమల కేశవయ్య, చీమల రామకృష్ణ, చీమల శ్రీనివాసులు, తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ విజయభాస్కర్ పాల్గొన్నారు.

అనుమతి లేని మందులు విక్రయిస్తే చర్యలు

గుంతకల్లు రూరల్: అనుమతి లేని ఎరువులు, క్రిమి సంహారక మందులను విక్రయిస్తే చర్యలు తప్పవని ఏఓ స్వాతి ఫర్టిలైజర్ షాపు యజమానులను హెచ్చరించారు. శుక్రవారం ఆమె ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. లించారు.

మద్దతు ధరపై రైతులకు అవగాహన

గుత్తి: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల మద్దతు ధరపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. డీఏఓ ఉమా మహేశ్వరమ్మ, డీఎస్ఓ శోభారాణి, డీఎం రవీంద్ర, ఏడీఏ వెంకటరాముడు, మార్కెట్‌యార్డు చైర్మన్ సునీలా యాదవ్, తహసీల్దార్ మహబూబ్ బాషా, వైఎస్సార్‌సీపీ గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ జొన్న క్వింటా రూ.3,180, రాగి రూ.3,846, కొర్రలు రూ. 2,125, కంది రూ. 7,000 చొప్పున మద్దతు ధరతో కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఆర్‌బీకే కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. డివిజన్‌లో ఏఓలు, వైఎస్సార్ సీపీ సచివాలయ మండల కన్వీనర్ సుభాష్‌రెడ్డి, సీఎస్‌డీటీ సూరి పాల్గొన్నారు.

గుత్తి చెరువుకు నీటి విడుదల

గుత్తి: గుంతకల్లు మండలం వైటీ చెరువు నుంచి శుక్రవారం ఇరిగేషన్ అధికారులు గుత్తి చెరువుకు నీటిని విడుదల చేశారు. ఇరిగేషన్ డీఈ రవికుమార్, ఏఈ గురుప్రసాద్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

పుట్లూరు: రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు శాఖల వారీగా ప్రగతిని వివరించారు. వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణమ్మ, ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్ పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అవకతవకలు అరికట్టండి

గుత్తి రూరల్: గుత్తి పట్టణంతో పాటుగా గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసే వైటీ.చెరువు తాగునీటి పథకంలో అవకతవకలు అరికట్టాలని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు జ్ఞానేశ్వరరెడ్డి, కాశీరావు పాల్గొన్నారు.

'టెక్'లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

తాడిపత్రిటౌన్: పట్టణంలోని టెక్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. లాయర్ రమేష్‌నాథ్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలను చేరుస్తుందన్నారు. కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి , ప్రిన్సిపాల్ ప్రత్యూష పాల్గొన్నారు.

ఆలూరును కలిసిన పసుపులేటి దంపతులు


సాంబశివారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న పద్మావతి దంపతులు

యల్లనూరు: జనసేన రాష్ట్ర మాజీ నేత పసుపులేటి పద్మావతి, సంజీరాయుడు దంపతులు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పీఏ సందీప్ శుక్రవారం గార్లదిన్నె మండలం కల్లూరులో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిని కలిశారు. మండలంలోని చింతకాయమంద గ్రామానికి చెందిన పసుపులేటి పద్మావతి గ్రామ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అంచెలంచెలుగా ఎదిగారు. ఆమె కుటుంబ సభ్యులతో కలిసి త్వరలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, నాయకులు వెంగమునిగారి రమణ, మోహన్ ఉన్నారు.

చికిత్స పొందుతూ ఆటోడ్రైవర్ మృతి

గుత్తి రూరల్: బసినేపల్లికి చెందిన ఆటో డ్రైవర్ పులికొండ రంగ(37) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు. పులికొండ రంగ అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఈ నెల 8న ఆత్మహత్యకు యత్నించాడు. అనంతపురం సర్వజనాసుపత్రి చేర్పించగా కోలుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గార్లదిన్నె: కేశవాపురానికి చెందిన ఓ యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. హెడ్ కానిస్టేబుల్ అశోక్ వివరాల మేరకు.. గ్రామానికి చెందిన సుధాకర్ కుమార్తె దివ్యతేజ(20 డిగ్రీ చదువుతోంది. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తల్లిదండ్రులు కాలేజీకి పంపకపోవడంతో మన స్థాపం చెంది ఈనెల 6న పురుగుమందు తాగింది. కుటుంబ సభ్యులు అనంతపురము ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గార్లదిన్నె: పెనకచెర్ల, కొత్తపల్లిలో శనివారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర ప్రకటన విడుదల చేశారు.

ప్రభుత్వ పథకాలను రైతులకు అందించండి

బుక్కరాయసముద్రం: ప్రభుత్వ పథకాలు సక్రమంగా రైతులకు అందించేందుకు వ్యవసాయ అధికారులు కృషి చేయాలని మండల ఎంపీపీ సునీత పేర్కొన్నారు. శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండన్న అధ్యక్షత వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. వెటర్నరీ ఏడీ డాక్టర్ రత్నకుమార్, ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గార్లదిన్నె: స్థానిక ఆర్బీకేలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మండలంను కరువు ప్రాంతంగా ప్రకటించిందని ఏడీఏ రవి తెలిపారు. ఏఓ సోమశేఖర్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా టిప్పుసుల్తాన్ జయంతి

గుంతకల్లుటౌన్: టిప్పుసుల్తాన్ 274వ జయంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. టిప్పుసుల్తాన్ ఇత్తహాదుల్ ముస్లిమీన్ కమిటీ పాతబస్టాండ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఫాతెహా కార్యక్రమంలో ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్‌లు పాల్గొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదానం చేయగా సాయంత్రం కమిటీ ఆధ్వర్యంలో పోర్టర్స్ లైన్ దర్గా నుంచి పాతగుంతకల్లు హజరత్ మస్తాన్‌వలి దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. టిప్పుసుల్తాన్ ఇత్తహాదుల్ ముస్లిమీన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీఆర్.ఖలీల్, జిల్లా అధ్యక్షుడు ఎంబీ.మౌలా, పట్టణ అధ్యక్షుడు దాదాఖలందర్, వైఎస్సార్‌సీపీ నేత సిబి.జానకిరామిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ చిన్నబాబు, కౌన్సిలర్లు జేసీబీ.చాంద్‌బాషా, వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు అహ్మద్‌బాషా, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రభాకర్, రామాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వై.శరణబసిరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు పీఏస్.మస్తాన్, యూనస్ పాల్గొన్నారు.